కథానిక

విషవైద్యం

—చందు సుబ్బారావు

ఎద్దంత మొగుడు అవరణాన ఏడుత్తున్నాడు. 'ఓ' అన్న నోటికి ఎదారెరిపోలేదు. నే నెప్పినమాట యినకోయే! - పిల్లోడికి గుక్కెడు నీళ్ళాశ నోట్లో - ఓనీ పిచ్చిదాన. మొన్న గురవడి పెళ్ళాం అదేపని సేసింది ఏటికి దడుత్తావే. చిటికలో అయ్యిపోద్ది - వయసు మళ్ళినోళ్ళ పనికిరానంటగాని నీకేసే కట్టపడేనొల్లు - మారేటు పలుకుద్దంట.

...పైసందు నూల్లోనే దాట్టరు బాబిల్లు మంచోడు మా తండ్రి. లేనోళ్ళకూ- కానోళ్ళకూ అవరలో అడ్డుసదుతుండు...

...బాగ్గెం! చిన్నోడు నిదరకు పడ్డుంటు లేసేమాటికేరా- పిల్లకాయను సేసూత్తుంటా అంతకంటే ఏటి సెయ్యగలుదివ్వు సెప్పు. అదదానిని- ఇదేమన్నా తప్పని దడుత్తుండవా...?

"లేదవ్వా- నాకేదో బయమేత్తుంది. చిన్నోడేమంటదో- ఏటో?"

"అదేమందు అంతగాలేత్తేనే సెపుతాగా నీ వెల్లు- ఓనీ పిచ్చిదాన. అవదలు రాకుండా ఉండయ్యేంటి? ఏటికి ఎదురీదాలా - కట్టాలు కాని ఒడపొయ్యాల - తప్పిచ్చుకు ఎక్కి రిచ్చాలి - బతుకంటే అదేనే బాగ్గెం - ఏళ్ళు నిండినవన్నీ - కళ్ళుదెరవని తల్లికి సెపుతుండా - కింద బూచేయి - పైనపూసినసెట్టు- బయమేటికే - నేనుంటినిగా..." పెత్తల్లి పైటచెంగు కుడాలచుట్టూ తిప్పింది.

బాగ్గెంభయం భయంగా కదిలివెళ్ళింది. రోగంలో ఉన్నాడు మొగుడు. ఇంగ్లీషు వైద్యాలు దొరికే దేశం కాదు- పెద్దసదువుల దాకటర్లు వలికే కాలంకాదు. ఆకో-అలమో- ఏదో - పుల్లో - కషాయమో - కలిగ్గమో - తెగబడి మింగాల - దిగబడ తాగాల ఏటికి తగ్గుద్ది రోగం! నుకాని కొచ్చిందా ఉడ్యం! బయినవసీ, కానివసీ-భయమేసే వసీ- బతుకు తీసే వసీ- నెయ్యాల! సేసికాపాడుకోవాలి! చిన్నోడు వచ్చింతర్వాత బాగ్గేనికి బాగ్య మేదుంది గవ్వా?

అదు తనకు ఏడంతస్తులమేడ, నూరెకరాల బాగ్యం ఏయినవర్సల కాసులపేరు అదుసచ్చి నంక యీ ఒల్లెందుకు! సోకెందుకు? బతికితే ఏ! సత్తేఏ! తనకు రోగమొచ్చి న్నాడు వచ్చినీళ్ళు ముట్టిందా? పదిరోజులు ఒక్క- మెతుకునంజిందా? అడ్డపయినోళ్ళ కాళ్ళు పట్టిండు. అలమటిచ్చిండు. రాత్రింబవళ్ళు "బాగ్గెం. బాగ్గెం ఎట్టుంది. ఏటికళ్ళాదువు తుండవ్-నాకేదో బయమేత్తుంది." అని కళ్ళనీరు పెట్టిండు.

నానుమాత్రం మానోత్వం లేన్నాన్నా? ఆడి పాటి కుతగ్నత ఉండొద్దూ. పెళ్ళినాడు ... బాగ్గెం కళ్ళనీళ్ళు పెట్టుకుంది. మళ్ళీతలచుకుని పెళ్ళినాడు— అందురూ ఏమన్నరు

చిన్నోడికి బుద్ధిలోనో, కాయకట్టం లోనూ, తాను సెయ్యికి సెయ్యి. తాడుకు ఎట్టా వుందో చోటికొచ్చినట్లు బొడ్డూపైట లాగి కుతలమీద వేసుకుంది

కాంపౌండరు బయటకు వచ్చాడు.

"ఎవరమ్మా..." అడిగాడు.

"..." జవాబిచ్చింది.

"రారా—లోపలికిరా-ఆ గదిలోకెళ్ళు-"

గది చూపించి వెళ్ళిపోయాడు.

బాగ్గెంకాళ్ళు తడవడ్డాయి నాలికమీద నీళ్ళింకిపోయాయి గుటకలు మింగింది. గుండె వేగంగాకొట్టుకుంది. డాక్టరు తలుపు తెరిచాడు. దేవుడు చిరునవ్వు నవ్వుకున్నాడు. లోకం అరిందలా కళ్ళు పెద్దవి చేసింది. "సృష్టి వైచిత్రి" అని వాపోయాడు వేదాంతి. "సావిత్రి, అనసూయా మా తల్లులా! కనబడకుండా పోయారీలోకంలో!" అంది ప్రకృతి "అబ్బా" అని మూలిగింది బాగ్గెం. చిన్నోడి గుండెలబరువు తగ్గింది. పదిరూపాయల కాగితం కళ్ళకద్దుకుని బయటపడింది బాగ్గెం.

కాళ్లలాగాయి. ఒళ్ళు నొప్పెట్టింది. కళ్ళు తిరిగాయి, చిక్కబట్టుకుని మందుల షాపుకేసి నడిచింది. కావలిసినది కొని కొంచేరింది.

లోనుండి మాటలు వినిపిస్తున్నాయి.

"ఎంతపనిసేయుత్తివే - అదసలే అక్కు-పచ్చిది. అది మూలపడితే ఏంకావాలం? ఇయ్యాల కాకపోతే రోగం రేపు తగ్గుద్ది..." అంటున్నాడు చిన్నోడు.

అందరూ సెయ్యిటం లేదేటిరా - ఏ పాటి పనిగన్క- - ఎదవొల్లు - సేస్వేతమేంటి - ఎదవత్రకం - యివ్వాళ పట్టుద్ది - రేపొద్ది" అంటుంది పెత్తల్లి.

బాగ్గెం మెల్లగా నడిచివచ్చి మందుసీసా టీపుమీద పెట్టింది. చిన్నోడి కళ్ళలోకి సూసి కళ్ళనీళ్ళు పెట్టింది. చిన్నోడు కుమిలి పోయాడు. అనందంవలన కలిగిన బాధతో.

"ఎంత తీసుకున్నాడే?" అంది పెత్తల్లి.

"ఓన్సంటే" అందిబాధతో అస్పష్టంగా.

"ఓన్సు పదిరూపాయలేనంటే - ఏం సేత్తంలే. ఎదవకోకం - సేణాన్ని వదిరూపాయలకు కొను. ఇక రకతాన్ని కొంటారా?"

భాగ్యానికి మాటలు వినిపించక కళ్ళు తిరిగి పడిపోయింది.

"బాగ్గెం - బాగ్గెం - ఎట్టా వుందమ్మా- ఇక్కడకువచ్చేవారి శాంతి కలుగుగాక!"

ఈ వైద్యులు ఆశీర్వాదానికి. ఈనాటి నిశార్పయిన నా స్నేహితుడికి సాపత్యమేముంటుంది? ఏముంటుందో, ఎంతదగరసంబంధముందో నేనిప్పుడీ కథలో చూపిస్తాను. ఈ కథని గనుక మనం వలనచిత్రంగా తీసి చివరినుంది మొదలుకుచూస్తే సుమారుగా యిలా ఉంటుంది.

మాస్కో హస్తం: 1945లో జన్మించిన జక్ శిశువు కథ!

అది 1966 ఆగస్టునెల. సల్లసముద్రతీరంలో నెలవు కాలక్షేపానికి చాలా అనువైన మానమది. సోచి బీచ్‌లో ఒక కుటుంబం చాలా ఉత్సాహంగా విహరించుతోంది. వాళ్ళ కదలికల్ని బట్టి, వాళ్ళు చూపించుకునే అనురాగాల్ని చూస్తే వాళ్ళంతా చాలా దగ్గరచుట్టాలా ఉన్నారు. అలెగ్జీగ్లెబోవ్ అనే ఆ కుటుంబ యజమాని తులా ప్రాంతంలోని ఎఫ్రెమోవ్ అనే పట్టణంలో ఒక డాక్టరు. వాళ్ళకి ఇద్దరు ఎరిగిన మగపిల్లలు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. సినిమాలు చూడడం; మాస్కో ప్రాంతంలోని వస్తు ప్రదర్శనశాలలు, పార్కులు క్రీడారంగాలు చూడడం; మాస్కో ప్రాంతంలో సంచరించడం; తులా, యాస్నాయా పోల్యానా, అడ్లర్, సోచిలను దర్శించడం; అబ్‌ఖాజియా సర్వతపానువుల్లో విహరించడం వగైరా వగైరా ఎన్నో అయిన తరువాత ఆఖరులోజు సముద్రతీరంలో గడుపుతున్నారు.

పిల్లలు ఎక్కువసేపు వీలీలోని ఇసుకలో కాలం వృధాచేయరు. హుషారుగా నీళ్ళలో మునగటానికి వెళ్ళిపోయారు. ఈతవుందెం గూడా వేసుకున్నారు. వోలోడ్యా, ఓల్యా లొందరతోనే ఇవాన్, ఏలాను దాటి ముందుకు పోయారు. ఆశ్చర్యమేంలేదు. ఎందుకనంటే ఇవాన్, ఏలాలు సముద్రం చూడటం అదే మొదలు. అప్పటివరకు వలనచిత్రాల్లో చూడటమేగాని వాస్తవంగా చూచి ఎరగరు. జెకోస్లోవేకియాలో వాళ్ళకి సముద్రాలూ, మహాసముద్రాలూ లేవు.

ఇదేంటి, మధ్యలో జెకోస్లోవేకియాప్రసక్తి అనిపిస్తుందిగదూ! కాస్త ఓపిక పట్టండి. దానికి సమాధానం చెప్పాలంటే ఇంకొంచెం వెనక్కి వెళ్ళాలి.

అది 1963 వేసవికాలం. గుర్తుచుకోండి మన మిప్పుడు వలనచిత్రాన్ని చివరినుంది మొదలుకు ప్రదర్శిస్తున్నాం. అంటే కాలచక్రాన్ని వెనక్కి త్రిప్పుతున్నామన్నమాట. 1963 లో అలెగ్జీగ్లెబోవ్ తన భార్యా కూతురుతో సహా జెకోస్లోవేకియాలోని ఓ స్టోవా లో కారెల్‌క్లిమా కుటుంబాన్ని చూడటానికి వెళ్ళాడు. పాతమిత్రులు గత యుద్ధంయొక్క స్మృతుల్ని నెమరువేసుకున్నారు. గ్లెబోవ్ యుద్ధంచేసిన ప్రదేశాలు చూశారు. వద కొండు పతకాలు సంపాదించిన గ్లెబోవ్ స్థారావేస్ గ్రామవాసుల్ని కలుసుకోవాలనుకున్నాడు. ఆ గ్రామాన్ని రక్షించడానికి గత యుద్ధంలో తన సహచరులు చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ ఆ గ్రామంలో అతనో ఉపన్యాసమిచ్చాడు. తరువాత తన పేరుతో ఉన్న యువక బృందము కలిగినట్టి పాఠశాల నొకదానిని దర్శించాడు. మేరియా అంద్రిరికోవా అనే ఒక వృద్ధజెక్ స్త్రీని ఎంతో ఆత్మబంధువు నిలా ఆలింగన చేసుకున్నాడు.

అగండి, ఈ అధికప్రసంగమంతాఎందు కంటున్నారుగదూ? వృద్ధజెక్ స్త్రీ ని కౌలిలించుకోవటమేమిటనా! ఇందులో 'అతి' ఏమాత్రం లేదు. ఇంకా వెనక్కిలోయి చూస్తే మీకే అర్థమవుతుందిదీని కాక్కారణం.

1945 మే నాల్గవ ఉక్రేనియన్ శ్రేణిలోని దళాలు ఫీకర సంగ్రామంచేసి దాదాపు జెకోస్లోవేకియా నంతటికి నాజీరాక్షసులు కరాళబంధనుండి విముక్తి గావించినట్లే. మే 3 ఉదయాన్న స్థారాలెస్ గ్రామంనుండి నాజీలనుసాంతం తరిమివేయడం జరిగింది. గ్రామం పొలిమేరలదాకా నా హా దా హీ యుద్ధం జరిగింది. క్షతగాత్రులైన సైనికులను వెంటనేవైద్యసహాయ మందవలసివుంది. వైద్యదళంకెప్టెన్ అలెగ్జిగ్లెబోవ్ ప్రశవచికిత్సాకేంద్రం నెలకొల్పటానికి తగిన ప్రదేశంకొరకు వెదుకుతున్నాడు. ప్రమాదవశాతూ ధ్వంసంగావుండా మిగిలినఒకేఒక పెద్దఇంటిమీద వాళ్ళురెడ్‌క్రాస్‌జెండా ఎత్తగానెటికవృద్ధురాలుఆతెల్లకోట్లుధరించినడాక్టర్లనేదో అర్థించడానికి గడపవో కొచ్చింది. జెక్ భాష తెలియని గ్లెబోవ్ కదేమీ అర్థంగాలేదు. చివరికామె అతన్ని చేయిపట్టుకొని ఇంటి వెనకవైపుకు నడిపించుకొని వెళ్ళింది. అక్కడో చిన్నగదిలో కొయ్యపక్కమీద ఒక యువతి పడుకొని ఉంది. తల్లిదండ్రులు భర్తాకలని అమె నక్కడ దాచారు. అమె ప్రసవించబోతూందని వైద్య సహాయం అవసరమని గ్లెబోవ్ గ్రహించాడు.

ప్రసవం చాలా కష్టమైంది. రష్యన్ డాక్టరు చేయవలసినదంతా, తనకు చేతనైనంతా చేశాడు. చివరకు ఎలాగైతేనేం కాన్పుగడిచింది. గ్లెబోవ్ శిశువుని చేతుల్లో కెత్తుకుని అన్నందంగా, గంభీరంగా ఇక్కడకు వచ్చే నీకు శాంతి లభించుగాక' అని ఆశీర్వదించాడు. అందరి ముఖాల్లోను చిరునవ్వు వెలిసింది.

ఒకప్పుడు నోహోస్తి విలేఖరి ఒకవాస్తవగాథ వ్రాశాడు. అకథ అన్నిటిలాగా నాయికా నాయకుడు, ప్రేమ మొదలైన విషయాలు చుట్టూ తిరగదుగాని చాలా సంకేతాత్మకంగా (సింబాలిక్)ఉంటుంది. అందులో,యుద్ధాల్లో రక్తసిక్తమై మలినమైన హస్తాలతో, యుద్ధరంగంలో మృత్యువుతో హోరాహోరీపోరాడే ఒక రష్యన్ సైనికుడు, ఒక శిశువు జన్మించేప్పుడు ప్రసవించే తల్లికి సహాయపడతాడు. ఇక నా తల్లేమిటో శిశువేమిటో, సైనికుడి సహాయమేమిటో కథలో చూద్దాం

అనువాదం:

పి. ఎమ్. వి.

ఇప్పుడా శిశువుకు నామకరణం జెయ్యాలి. గ్రామాన్ని రక్షించింది. తనకూతురుకాన్పులో

మూడవత్తి. సేవించాడు.

సాయంకాలానికి సోవియట్ సేనలుకదలిపోవాల్సి వచ్చింది. విడిపోయే సమయంలో తన కొడుకుని ఆశీర్వదించమని కారెల్ క్లిమాగ్లెబోవ్ నడిగాడు. ఆశీర్వాద మేదో జన్మించిన పుడియలోనే యిచ్చాడు గనుక, ఇవాన్ పెరిగి పెద్దయినాక చదువుకునేందుకు వీలుగా ఒక సందేశం యివ్వాలనుకున్నాడు.

వెంటనే కొద్ది వాక్యాలు వ్రాయటానికి పుపక్రమించాడు. ఎక్కువ వ్రాయడానికి వ్యవధి లేకపోయింది. ఇవాన్ ఎలా జన్మించిందీ, పాసిఇంలో యుద్ధంచేసి రష్యన్లే విధంగా సోదర దేశాలకి విముక్తి కలిగించిందీ వ్రాశాడు. చివరలో ఆ జెక్ పిల్లవాడు పెద్దవాడయ్యాక అడ్డులయెడ దయ, దేశమంటే సేవా తత్పరత కలిగి మానవత్వంగల మనిషినిపించుకోవాలని తన అభిలాషం వెల్లడించాడు. 'అలెగ్జీగ్లెబోవ్, రష్యన్ అధికారి' అని అడుగున సంతకంజేసి 1945 మే 3 అని తేదీ వేశాడు. తానెక్కడుండేదీ, ఏనాటి కింటికి తేరేదీ తనకే తెలియదుగనుక ఆ ఉత్తరంమీద తన తండ్రి చిరునామా వ్రాశాడు. తరువాత కవరు మూసేసి దానిపైన '15 సంవత్సరాల అనంతరం చదువుకో' అని వ్రాశాడు. ఆశ్చర్యపోతున్న ఆ తల్లిదండ్రులకి ఆ కవరును ఇవాన్‌నే విప్పుకొని చదువుకోనివ్వండని చెప్పాడు.

1960 వరకు గ్లెబోవ్ సైన్యంలోనే పని చేశాడు. తరువాత మేజర్‌గా రిటైరయ్యాడు. అంతకుక్రితమెప్పుడో ఆ జెక్ గ్రామంపేరు, ఇవాన్ జన్మ విషయం మరిచిపోయాడు. ఇవాన్ అనే పేరు, అతను 15 ఏళ్ళ వయస్సులో తను వ్రాసిన ఉత్తరం విప్పి చదువుకోవాలని మాత్రమే జ్ఞాపకముంది. కాని ఇవాన్‌నుంచి తనకు ఉత్తరమొస్తుందని అతనెన్నడూ ఊహించలేదు. కాని ఆ సంవత్సరం మేనెలాఖరులో జెకోస్లొవేకియాలోని ఇవాన్‌క్లిమానుంచి తనకు ఉత్తరం వచ్చింది. 15 సంవత్సరాల క్రితం విడిపోయి ఏ స్వదో కనవరుతాడనుకొన్న కొడుకు అప్పుడే కనబడేసరికి గ్లెబోవ్ కుటుంబసభ్యులంతా ఎంతగానో ఆనందపడిపోయారు.

కమ్యూనిస్టు యువనాయకుడు. ఓస్ట్రోవా మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి అయిన ఇవాన్ క్లిమా ఏం చెప్పాడో చూడండి:

"15 ఏళ్ళక్రితం నేను పుట్టినప్పుడు అలెగ్జిగ్లెబోవ్ నాకువ్రాసినఉత్తరం నా తల్లిదండ్రులు నాకిచ్చారు. నేనప్పుడప్పుడే రష్యన్ భాష నేర్చుకుంటున్నాను. అందుకని నా తండ్రి సాయంతో నేనుదాన్ని చదువుకుని విశ్వసమానులైన గ్లెబోవ్‌గారికి ఉత్తరం వ్రాశాను. అందులో మీకు బహుశా 1945 మే 3 జెకోస్లోవేకియాలోని ఒక కుగ్రామము నాజన్మ పరిస్థితులు జ్ఞాపకమున్నయ్యనుకుంటాను. మా కుటుంబంలోవివారంతా. తల్లి, తండ్రి, మేరీయవ్వ, ఏలానోదరి ఎప్పుడూ ఆ విషయమే మాట్లాడుతూ ఉంటారు. మీరు చేసిన సహాయానికి, మీ సందేశానికి నే నెంతో కృతజ్ఞుడ్డి. మా దేశానికి విముక్తి కలిగించినందుకు నాకు మీ దేశం వచ్చి సోవియట్ ప్రజలకి, ప్రత్యేకించి మీకు, మీరు చేసిన త్యాగం, సహాయాలకు కృతజ్ఞత తెలుపుకోవాలనిపిస్తుంది. మా కుటుంబం తరపున మీకు వ్యక్తిగతంగా 'నా గౌరవాభివందనాలు.' అని వ్రాశాను.

ఈ ఉత్తరం గ్లెబోవ్ కందింది. రెండు కుటుంబాలూ ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించినయి. తరువాత వాళ్ళు జెకోస్లోవేకియాలో కలుసుకున్నారు. చివరకు 1966 లో ఇవాన్ క్లిమా కన్నకలగూడ ఫలించింది. చాలా కాలం క్రితం క్రొత్తగా జన్మించిన ఒక జెక్ శిశువును 'నీకు శాంతి లభించుగాక!' అంటూ ఆశీర్వదించిన అలెగ్జీగ్లెబోవ్ అనే రష్యన్ కమ్యూనిస్టు మాతృభూమైన రష్యాని, మాస్కోని దర్శించగలిగాడు. ఆ సందర్భంలోనే వాళ్ళంతా సోచి బీచ్‌లో ఏక కుటుంబీకుల్లా అనందిస్తున్నారు.

నిద్రా సంచారం

(5 వ పేజీ తరువాయి)

ఈ నిద్రా సంచారులను వారలా నడిచేటప్పుడు లేకపోవడం గాని, పిలవడం గాని, తట్టి మేలుకొల్పడం గాని, చేయకూడదు. మెల్లగా చేయి పట్టుకుని ఇంటిలోకి తీసుకుపోవాలి.

చంద్రుని మూలంగానే ఈ నిద్రాసంచార వ్యాధి సంభవిస్తుందనే నమ్మకం ఒకటి జనంలో వుంది. ఈ నమ్మకం రెండు పరిస్థితులమీద ఆధారపడివుంది. మొదటిది, ఈ నిద్రా సంచారి ఇంటి అవరణలో నడిచేటప్పుడు గాని, ఎత్తయిన గోడమీదనో ఇంటి కప్పు మీదనో నడిచేటప్పుడు గాని వెన్నెల రాత్రులలో మనకి ప్రత్యేకించి స్పష్టంగా కనిపిస్తాడు. దీనిబట్టి అతడంత స్పష్టంగా కనబడడు. రెండవది భూగోళంమీద జరిగే వ్యవహారాలపై చంద్రునిప్రభావం వుంటుందని మన పూర్వీకుల నుండే విశ్వాసం.

అంతే గాక నిద్రించే మనిషి ముఖంమీద వెన్నెలపడితే అది ఒక్కొక్కప్పుడుఅతనికినిద్రా సంచార వ్యాధిని కలిగించ వచ్చునని గమనించ బడింది. బాహిరక ప్రేరణలవల్ల, ఉదాహరణకు పైనుంచి క్రిందపడిన వస్తువుల శబ్దంవల్ల, ఈ నిద్రా సంచారత్వం కలుగవచ్చునని రుజువు చేయబడింది.

చిన్న వయస్సులో సంభవించే ఈ నిద్రా సంచార వ్యాధి కొంతకాలానికి జాడ లేకుండా మటుమాయమై పోతుంది. పైన చెప్పిన బాలుని విషయంలో అదే జరిగింది. అతడు పూర్తిగా స్వస్థత చెందాడు. దానికి చేసేవైద్యమల్లాఒకటే,ఆబాలుడుఎన్నిగంటలు చదువుకోవాలో, ఎన్ని గంటలు ఆడుకోవాలో ఎన్ని గంటలు నిద్రపోవాలో నిర్దేశించి ఆ విధంగా అమలు జరపడం పౌష్టికాహారం ఇవ్వడం, శరీర వ్యాయామం చేయించడం నరాలకు నటుత్వం కలిగించే మందు కూడా అతనికి ఇవ్వబడింది.

ఈ నిద్రాసంచారత్వానికి మరో వ్యాధి ఏదైనా కారణమైవుంటే దానిని తొలగించాలి. ఏది ఏమైనా దానికి చంద్రుని నిందించడం మాత్రం తగదు.

వాయిదాలపై ట్రాన్సిస్టరు

నెలసరిరు10/-లుచెల్లించి ట్రాన్సిస్టరు పొందండి. జపాన్ మోడలు 2బాండ్లు ఆల్‌వరల్డు ట్రాన్సిస్టరు ధర రు. 265/-

CAPITAL TRADERS (VAV)
P. B. 1477 DELHI-6

ఉత్తమ చికిత్స

ఏ కారణముల చేతనయినా దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ములను సంప్రతించండి.

డాక్టరు ఎ. పూర్ణచంద్రరావు
D.F.N.F.U.
సెక్సు స్పెషలిస్టు,
మ్యూజియంరోడ్డు,
గవర్నరుపేట, విజయవాడ—2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువపనికి నీలావేయబడిన టెండర్లు మొదటి, రెండవ మరియు మూడవ తరగతి కంట్రాక్టర్లనుండి 20-11-68 సాయంత్రము 3లుగు గంటల ముప్పది నిముషములు వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.డబ్ల్యు.డి. వరంగల్ సర్కిల్, వరంగల్ గారిచే హన్మకొండలో గల వారి కార్యాలయములో తీసుకోబడును. మరియు అదేరోజు 4-45 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. వరంగల్ సర్కిల్ వరంగల్‌గారిచే లేదా వారిచేనూచింపబడిన వ్యక్తిచే తెరువబడును

1. పనిపేరు: రాళ్ళవాగు ప్రాజెక్టు గ్రామము కాగజట్టు తాలూకా బూర్గంపాడు జిల్లా ఖమ్మం పిక్‌అప్ వియర్ కట్టుట.
2. కంట్రాక్టు పద్ధతి: లంప్‌సమ్.
3. ధరావతు: రూ. 6300/-
4. టెండరు ఫారములు ఖరీదు: రు. 10-20
5. దరఖాస్తు ఆఖరి తేది: 10-11-68.
6. పని పూర్తిచేయుటకు కాల పరిమితి: ఒక సంవత్సరము.

టి. భావనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి.డబ్ల్యు.డి. వరంగల్ సర్కిల్,
హన్మకొండ.

వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

వర్తమాన వైరుధ్యాలు చోదకశక్తులు	పేజీలు 30	వెల : 0-20
చరిత్ర నేర్పిన గుణపాఠాలు	పేజీలు 44	వెల : 0-20
మార్క్సిజం – లెనినిజం కమ్యూనిస్టుపార్టీ ఐక్యత	పేజీలు 25	వెల : 0-30

పోస్టేజి అదనం — ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్,(ఏలూరురోడ్)విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

ADMARK

భుక్తికోసం

తాడు. ఇద్దరూ తక్కెట్లో రాళ్ళు-సమతూగేదు బాగ్గెం చిన్నపాకు ఎత్తుకూడ తగ్గదురోవ్... అని గుండెలమీద నెయ్యేసారు- తాను మట్టిపోయిందేంటి?

తాను సెయ్యబోయేది ఏపాటిచేవాడికి? ఈ వల్లెపడేది? ఈ రకత మెవరిది? అది మాత్రం ఏటికోరుద్ది? అడిచే మంగదూ- "చిన్నోడి సత్తుంటే పయిసాలేక పస్తులు పెట్టింది. నాలుగణాల మందు నాలికమీద రాసిందిగాదు. నేతులు చచ్చి కూచుంది." అంటే ఎంతనిగ్గునేటు?

నాలుక్కాసులుతెచ్చి గొంతులో నీళ్ళోయలేనూ? బాగ్గెం రాటుతేలింది. పైటచెంగు నడుంలోదోపింది. కళ్ళనీళ్ళుపకట్టకట్టేసింది. ముఖంఅంతా భుజంతో కుదుచుకుంది. కాస్త ధీరెంతా దులుపుకుంది.

సందుమలుపు తిరిగి కొంతదూరం నడిచింది.

"డాక్టరు బాబిల్లిదేనా?" అనడిగింది.

"ఊఁ" అంది ఒకవిధ బయటకు పోతూ. మెల్లగా మెట్లెక్కి- వసారాలో కెళ్ళింది. అద్దాలూ, అలంకారాలూ, ద్వారాలకూ తెరలూ, తెరల్లోపల మనుషుల కాళ్ళూ పాలగట్టునేలా పైనతిరిగే పంకా రాగూడని

ఏనాడో నాయకుడైతే కమ్యూనిజాన్ని నాశనం చేయాలని యూరపు ఖండంలోని వేలాది కమ్యూనిస్టులను సంహరించాడో, అకస్మికంగా సోవియట్ యూనియన్‌పై దాడి చేశాడో అట్టికరాతకహిట్లర్ స్వస్థానంలోనే. శాస్త్రీయ కమ్యూనిస్టు సిద్ధాంతమహాప్రవక్తలైన మార్క్స్, ఏంగిల్సు మాతృభూమిలోనే జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) ఆవిర్భవించి జర్మన్ శ్రామిక వర్గానికి ఆశాజ్యోతిగా వెలుగొందుతోంది.

గత రెండు దశాబ్దాలుగా జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఆర్థిక, రాజకీయ, శాస్త్రీయ, సాంస్కృతిక, సాంస్కృతిక రంగాల్లో గణనీయమైన విజయాలను సాధిస్తూవుంది; సోషలిస్టు శిబిర సమైక్యత కోసం, నిరాయుధీకరణ కోసం, ప్రపంచ శాంతికోసం. సమైక్య జర్మనీ నిర్మాణంకోసం శక్తివంచనలేకుండా కృషి చేస్తూవుంది.

(జర్మన్ చరిత్రను, బెర్లిన్‌నగర ప్రతిపత్తిని, పోట్సుడం ఒడంబడికను గూర్చిన వివరాలు గత ఆదివారం విశాలాంధ్రలో వివరంగా యివ్వబడ్డాయి.)

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో సోవియట్, అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి సైన్యాలు జర్మనీని చుట్టుముట్టి హిట్లర్ సైన్యాలను నాశనంచేశాయి. 1945 మే నెలలో హిట్లర్ సైన్యాలు తమ ఓటమిని అంగీకరించి నిర్నిబంధంగా లొంగిపోయాయి.

సోవియట్ స్వాధీనంలోవున్న జర్మన్ తూర్పుమండలాన్ని, పశ్చిమ జర్మనీలో ఫ్రెంచి, బ్రిటిష్, అమెరికన్ సైన్యాల స్వాధీనంలోవున్న మూడు మండలాలను కలిపి సమైక్య జర్మనీ ఏర్పాటు కోసం సోవియట్ ప్రభుత్వం సల్పిన కృషి పశ్చిమ రాజ్యాల మొండి వైఖరి వల్ల వమ్మయిపోయింది. ఇది జరిగిన తరువాతనే సోవియట్ స్వాధీనంలో వున్న తూర్పుజర్మనీని 1949 అక్టోబరు 7 న జర్మన్ ప్రజాస్వామికరిపబ్లిక్‌గా ఏర్పరచడం జరిగింది.

తూర్పుజర్మనీ వైశాల్యం 41,479 చదరపుమైళ్ళు జనాభా కోటి 80 లక్షలు. ఈ దేశ ముఖ్యపట్టణం తూర్పు బెర్లిన్ (11,22,000) తూర్పుజర్మనీలో చెప్పుకోదగ్గ సంఖ్యలో అల్పసంఖ్యాక ప్రజలు లేరు.

తూర్పు జర్మన్ అధికార భాషగా జర్మన్ భాష వుంది.

క్రైస్తవ మతంలో ప్రొటెస్టాంట్ మతశాఖను స్థానించిన మార్టిన్ లూథర్‌కింగ్ జర్మన్ జాతీయుడే. తూర్పు జర్మనీలో ప్రొటెస్టాంటిజం వ్యాప్తిలో వుంది.

యూరపుఖండ ముఖ్యనదుల్లో ఒకటైన ఎల్బానది తూర్పుజర్మనీగుండా ప్రవహిస్తూ వుంది.

రాజకీయ పార్టీలు

జర్మన్ కమ్యూనిస్టు పార్టీ 1919 జనవరి 1 న స్థాపించ బడింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం జర్మన్ దేశం రెండు దేశాలుగా చీలిపోవడం వల్ల జర్మన్ కమ్యూనిస్టు పార్టీకూడా రెండు కమ్యూనిస్టు పార్టీలుగా చీలిపోయింది (జర్మన్ కమ్యూనిస్టు పార్టీ చరిత్ర గత ఆదివారం సంచికలో యివ్వబడింది.) సోషలిస్టు సామాజిక వ్యవస్థా నిర్మాణమే ధ్యేయంగా పెట్టుకొన్న తూర్పు జర్మన్ సోషల్ డెమోక్రాటిక్ పార్టీ 1946 ఏప్రిల్‌లోతూర్పు జర్మన్ కమ్యూనిస్టుపార్టీలో చేరిపోవడం వల్ల ఆ దేశ కమ్యూనిస్టుపార్టీ 'సోషలిస్టుయూనిటీపార్టీ'గా రూపుదాల్చింది.

(తూర్పుజర్మన్‌లో సోషలిస్టు యూనిటీ పార్టీ కమ్యూనిస్టు పార్టీ) గాక మరినాలుగు రాజకీయ పార్టీలు-డెమోక్రటిక్ పెజెంట్స్ పార్టీ, లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ, దిక్రిస్టియన్ డెమోక్రాటిక్ యూనియన్. ది నేషనల్ డెమోక్రాటిక్ పార్టీలు వున్నాయి. ఈ పార్టీలుగాక కార్మిక, కర్షక, యువజన విద్యార్థి, మహిళా తదితర ప్రజాసంస్థలుకూడా వున్నాయి. పై తెలిపిన రాజకీయ సంస్థలు, ప్రజాసంస్థలు అన్నీ కూడా తూర్పు జర్మనీలో సోషలిస్టు సామాజాభివృద్ధికై కృషిచేస్తూ వున్నాయి.

తూర్పు జర్మనీలో ఏ రాజకీయపార్టీకూడా నిషేదింపబడలేదు, కాని, సైనిక తత్వవాదుల, ఫాసిస్టుల కార్యక్రమాలు మాత్రం అరికట్టబడ్డాయి. దీనికి భిన్నంగా పశ్చిమ జర్మనీలో సైనిక తత్వవాదులు, ఫాసిస్టులు నిరాఘాటంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తూ వున్నారు.

ఈ దేశంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంస్థలు 1946 జూలై 4 న ఐక్య సంఘటనగా ఏర్పడ్డాయి. సోషలిస్టు యూనిటీ పార్టీ నాయకత్వాన ఈ ఐక్య సంఘటనే గత రెండు దశాబ్దాలుగా తూర్పు జర్మనీని పరిపాలిస్తూ వుంది.

రాజ్యాంగ వ్యవస్థ

తూర్పు జర్మనీ పార్లమెంటును పీపుల్సు ఛాంబర్ అంటారు. పార్లమెంటులో ఒకే ఒక సభ వుంది. 500 సభ్యులుండే పార్లమెంటుకు 4 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి.

ఈ ఎన్నికల్లో ఐక్యసంఘటన ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపై పోటీ చేస్తుంది. తూర్పు జర్మనీలో బూర్జువా, భూస్వామ్య వర్గాలకు సేవచేసే రాజకీయ పార్టీలు అస్తిత్వానికి చోటు లేకపోవడంవల్లనూ, ఆ దేశంలోని రాజకీయ పార్టీలన్నీ సోషలిస్టు సామాజిక వ్యవస్థాపన కోసం కృషి చేయడంవల్లనూ ఆ దేశంలో ఒక నియోజక వర్గంలో ఒకే అభ్యర్థి ఐక్యసంఘటనతరపున పార్లమెంటుకు పోటీ చేయడం జరుగుతుంది. ఏ ఓటరైనా తన నియోజకవర్గం నుండి పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థి తనకు నచ్చకపోతే అతనికి వ్యతిరేకంగా ఓటు చెయ్యవచ్చు.

1967 లో పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో 98 శాతం ఓటర్లు తమ ఓటింగ్ హక్కును వుపయోగించుకొన్